క్లుప్తంగా

కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన నాయకులు

ఇచ్చోడ: మండల కేంద్రంలో శనివారం భవన నిర్మాణ మండల కార్మిక సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోదాసు రవి, ఉపాధ్యక్షుడిగా అన్నెల లక్ష్మణ్, కోశాధికారిగా గోలుసుల రాయుడు, కార్యదర్శిగా మసీదు రాజు, బొజ్జరాజ్‌కుమార్, సలహాదారులుగా గురువయ్య, సంజీవ్, సయ్యద్‌సలీం, రావుఫ్, రవిలను ఏకగ్రీవం ఎన్నుకున్నారు. రవి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

వైజ్ఞానిక రంగంలో నైపుణ్యత సాధించాలి



మాట్లాడుతున్న కేవైఈ సీఈవో నరేశ్

ఇచ్చోడ: రోజురోజుకు సాంకేతికలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రతీ విద్యార్థి వైజ్ఞానిక రంగంలో నైపుణ్యతను సాధించే విధంగా పట్టుదలతో ముందుకు రావాలని (కేవైఈ) కలాం యూత్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫౌండేషన్ సీఈవో నరేశ్ అన్నారు. సంస్థ ద్వారా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పలు వైజ్ఞానిక అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేశ్ జోషి, ప్రాజెక్టు కోఆర్డినేటర్లు సాయితేజ, గౌస్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

బేల: మండలంలోని షంషాబాద్ గ్రామానికి చెందిన కౌలు రైతు కోడే గోవింద ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. శనివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. రూ.20వేల ఆర్థికసాయం అందించారు. పిల్లల చదువుకు, కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల నాయకులు ఇంద్రశేఖర్, బోనిగిరివార్ గణేష్, తాక్రే మురళీధర్, బోయర్ విజయ్, సలాం దేవ్‌రావు, నవీన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

నేడు బోనాల పండుగ

బోథ్: మండల కేంద్రంలోని కొట్టాల పోచమ్మ ఆలయం వద్ద ఆదివారం బోనాల పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజుల పాటు పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం బోనాల పండుగను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి పోతురాజులు, జోగినీలు రానున్నారని తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలకు హాజరు కావాలని కోరారు.

ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని వడూర్ గ్రామ వీడీసీ అధ్యక్షుడు గాదె సంతోష్ అన్నారు. శనివారం మండలంలోని వడూర్ గ్రామంలో శ్రీవీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పూజారి బ్రహ్మయ్య, భక్తులు రాములు, బుజ్జన్న, జగదీశ్వర్, సుభాష్ గౌడ్, గజ్జ ప్రశాంత్ పాల్గొన్నారు.

5న జాబ్‌మేళా

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 5న అప్‌గ్రాడ్ సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ అతీక్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫిన్ కార్ప్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాలకు 98857 62227 సంప్రదించాలన్నారు.

'బడ్జెట్‌లో జిల్లాకు మొండిచేయి'

ఎదులాపురం: కేంద్ర బడ్జెట్ మరోసారి జిల్లాకు మొండి చేయి చూపిందని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ఒక ప్రకటనలో అన్నారు. శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించ లేదన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీహార్‌కు అధిక నిధులు కేటాయించిందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలుగా బీజేపీ అభ్యర్థులను గెలిపించిన జిల్లా ప్రజలను అవమానించారని అన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు..!

- వద్దాడి రోడ్డుపై తరచూ ప్రమాదాలు
- రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు
- ఎక్కడా కనిపించని సూచికబోర్డులు



ప్రమాదకరంగా మూలమలుపు



మూలమలుపు వద్ద ముళ్లపొదలు

తాంసి: మండలంలోని ఆయా గ్రామాల రోడ్లపై ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పొచ్చెర నుంచి వద్దాడి గ్రామం వరకు ఉన్న రోడ్డుపై మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఈ రోడ్డుపై జామిడి, బండల్‌నాగాపూర్ గ్రామాలకు చెందిన వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు పెరిగి రోడ్డుపైకి వస్తున్నాయి.

4 కిలోమీటర్లు.. 10కి పైగా మలుపులు..

పొచ్చెర నుంచి వద్దాడి గ్రామం వరకు ఉన్న సింగల్ బీటీరోడ్డు 4 కిలోమీటర్లు ఉంటుంది. నాలుగు కిలోమీటర్ల మేర ఉన్న రోడ్డుపై పలు చోట్ల పదికి పైగా మూల మలుపులు ప్రమాదకరంగా మారాయి. గత రెండేళ్ల క్రితం నూతనంగా బీటీరోడ్డు నిర్మాణం చేపట్టిన మలుపుల వద్ద రోడ్డు విస్తరణ అంతగా చేపట్టలేదు. దీంతో పలు చోట్ల మూల మలుపులు ఇరుకుగా ఉండడంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. ముళ్లపొదలు తప్పించే క్రమంలో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు.

కానరాని సూచిక బోర్డులు..

వాహనదారులు రోడ్డుపై ప్రయాణం చేస్తున్నప్పుడు రోడ్డుపై మలుపులు ఉన్న చోట సూచికల బోర్డులు ఏర్పాటు చేస్తారు. కానీ ఈరోడ్డుపై ఎక్కడ కూడా హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. గత రెండేళ్ల క్రితం నూతనంగా బీటీరోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన వెంటనే సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు మలుపుల వద్ద సూచికబోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సూచికబోర్డులు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు తొలగించి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

మలుపుల వద్ద ప్రమాదాలు



పొచ్చెర నుంచి వద్దాడి గ్రామం వరకు ఉన్న రోడ్డుపై పలుచోట్ల ప్రమాదకరంగా మలుపులు ఉన్నాయి. సింగల్‌గా ఉన్న బీటీ రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించాలంటే కష్టం. మలుపు వద్ద ఎక్కడా కూడా హెచ్చరిక సూచిక బోర్డులు లేవు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

– బెండే గంగాధర్, వద్దాడి

రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఆదిలాబాద్ సీనియర్ మహిళా సాఫ్ట్‌బాల్ జట్టు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ క్రీడా దుస్తులు అందజేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో 11వ సీనియర్ మహిళా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న క్రీడాకారులు రాణించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోడం జ్యోతిరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్, అఖిల్, నాగ్‌రాజ్, రాదేశం, కోచ్ గౌతమ్ పాల్గొన్నారు.

రుద్రాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే



క్రీడాకారులకు టీషర్టులు అందజేస్తున్న ఎమ్మెల్యే

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామానికి చెందిన వెండి సోమేశ్వర్ ఇంట్లో శనివారం నిర్వహించిన రుద్రాభిషేకం కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

'రాజకీయ లబ్ధి కోసమే రామజపం'

ఆదిలాబాద్‌టౌన్: రాజకీయ లబ్ధి కోసం రాముడిని జపించిన ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ గెలిచాక రాముని స్ఫూర్తిని, జిల్లా అభివృద్ధిని విస్మరిస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించారు. సీసీఐని పునరుద్ధరించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేలా వారికి కనువిప్పు కలిగేలా చూడాలంటూ జిల్లా కేంద్రంలోని సీసీఐ రామాలయంలో శనివారం నిరసన తెలిపారు. పార్టీ కార్యాలయం నుంచి ఆలయం వరకు బైక్ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రాముడి పాదాల చెంత వినతిపత్రం ఉంచారు. యువత భవిష్యత్‌కు అండగా నిలిచే పలు పరిశ్రమలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో సాయి ప్రణయ్, కొండ గణేష్, బట్టు సతీష్, దేవదాస్, దమ్మపాల్, సురేందర్, నర్సాగౌడ్, ఉగ్గే విట్టల్, సాయి, సంజయ్, అరవింద్, గంగయ్య పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

సృజనాత్మకతతోనే నూతన ఆవిష్కరణలు

ఆదిలాబాద్: సృజనాత్మకతతోనే నూతన ఆవిష్కరణలు సాధ్యమని యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కోఆర్డినేటర్ అశ్రఫ్ అలీ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత పరిశోధనా రంగం వైపు దృష్టి సారించాలన్నారు. విజ్ఞానంతోనే ఎన్నో నూతన అంశాలు వెలుగులోకి వస్తాయని, యువతలో సహజంగా ఉండే జిజ్ఞాసతో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమంలో భాగంగా నూతన ఆవిష్కరణలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నలుగురు సభ్యులుగా ఉన్న విద్యార్థులు జట్టుగా ఏర్పడి ఆవిష్కరణ చేసేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు అరుణ్ కుమార్, రమాకాంత్ గౌడ్, శ్రీనివాస్, రాజ్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

గుడిహత్నూర్: బలహీన వర్గాల శ్రేయస్సే లక్ష్యంగా ఉద్యమిస్తున్న మందకృష్ణ మాదిగ కృషిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఇటీవల పద్మశ్రీ అవార్డుతో సత్కరించడం అభినందనీయమని ఎమ్మార్పీఎస్ నాయకులు బడుగు గంగయ్య, దోమకొండ సుధాకర్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రేంరాజ్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ.. ఇది యావత్ మాదిగ జాతికి అందిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. అంతకు ముందు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు రామంచల లక్ష్మణ్, తార రవి, అంకుష్, కైలాస్, తదితరులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కార్మికులకు అందని సంక్షేమ పథకాలు

బేల(జైనథ్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్‌లు అన్నారు. శనివారం జైనథ్ మండల కేంద్రంలోని రెడ్డి భవనంలో మండల ప్రధాన కార్యదర్శి ఆశన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల గుర్తింపు కార్డుల అప్‌డేట్, రెన్యూవల్ కోసం నెలల తరబడి పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. కార్మికులు ఏకతాటిపై ఉండి సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈనెల 8న జైనథ్‌లో నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వినాయక్, అడెల్లు, గేడం పొచ్చిరాం, రాజేశ్వర్, సర్ఫరాజ్‌ఖాన్, ప్రతాప్, ఆశన్న, రమేశ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్‌భగీరథ ప్రత్యేక డ్రైవ్

బజార్‌హత్నూర్: రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా ఈనెల 1 నుంచి 10 వరకు ప్రతీ గ్రామంలో మిషన్ భగీరథ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని డీఈ బుక్యా రమాకాంత్ తెలిపారు. శనివారం మండలంలోని ఉమార్డ, గిరిజాయి, డేడ్ర, మాన్కపూర్, బద్దునాయక్‌తండా, ఇంద్రనగర్ గ్రామాల పైప్‌లైన్లను, ట్యాప్‌లను వాల్‌ను, లీకేజీలను పరిశీలించి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ వేసవిలో కూడా ప్రతి ఇంటికీ ప్రతీరోజు వంద లీటర్ల తాగునీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయాలనే లక్ష్యంతో ప్రత్యే క డ్రైవ్ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈ లు దుమ్మ ఉమేష్, సైదులు, సూపర్‌వైజర్‌లు బొ ప్పారపు శ్రీకాంత్, రిషి, అశోక్, ప్రశాంత్, ఆరీఫ్ పాల్గొన్నారు.



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ధ్రువపత్రాల కోసం పడిగాపులు



నేరడిగొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తూ కనిపించారు. కొంత మంది వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. మీసేవ కేంద్రానికి వెళితే ఇంకా మీ ధ్రువపత్రాలు రాలేదని సమాధానం చెప్పడంతో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ సర్వర్ పనిచేయడం లేదని అధికారులు సమాధానం ఇచ్చారు. సాయంత్రం వరకు ఇలా పడిగాపులు కాశారు.

ఘనంగా మార్కండేయ జయంతి



నినాదాలు చేస్తున్న నాయకులు



మార్కండేయ చిత్రపటానికి పూజలు చేస్తున్న పద్మశాలిలు

బేల: మండల కేంద్రంలో శనివారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కులదైవం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు మెంచు నరేందర్, దంతెల వినోద్, కృష్ణ, దిగాంబర్, సాయి, బుస కేశవ్, కామన్‌వార్ రమేశ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని హమాలివాడ కాలనీలో గల మార్కండేయ దేవాలయంలో శనివారం సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆలయ కమిటీ చైర్మన్ మాటేటి రాజు, కుర్ర నరేశ్, సాయికృష్ణ, రాజేష్, స్వామి, ప్రశాంత్, దినేష్ రెడ్డి పాల్గొన్నారు.

- మార్కండేయుడి జీవిత చరిత్రను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ కాలనీలో గల శివ మార్కండేయ ఆలయంలో శనివారం శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బేత రమేశ్, బొమ్మ కంటి రమేశ్, సత్యనారాయణ, విలాస్, గంగన్న, రాజు, రాకేశ్, సాయి కృష్ణ, సాయి ప్రశాంత్ పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో శనివారం మార్కండేయ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సిరిపురం చందు, బొడ్డు గంగారెడ్డి, మెరుగు భోజన్న, గంగుల మల్లేష్, చట్ల ఉమేష్, పసుల చంటి పాల్గొన్నారు.

నేరడిగొండ: మార్కండేయ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మార్కండేయ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన చూపిన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. నాయకులు ఆడెపు రమేశ్, కామని ప్రభాకర్, కొక్కుల సత్యనారాయణ, శ్రీకాంత్, సాగర్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్ తహసీల్దార్‌గా శ్యాంసుందర్



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

బజార్‌హత్నూర్: మండల తహసీల్దార్ శ్యాంసుందర్ శనివారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ గుంజాల శంకర్ రెండు రోజుల క్రితం పదవీ విరమణ చేయడంతో జైనథ్ తహసీల్దార్ శ్యాంసుందర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. కార్యాలయం సిబ్బంది శ్యాంసుందర్‌ను శాలువాతో సత్కరించారు. నయాబ్ తహసీల్దార్ హరిలా ల్, ఆర్‌ఐలు శ్యాంసుందర్‌రెడ్డి, నూర్‌సింగ్, గంగారెడ్డి, బాపురావు, కరుణాకర్‌రెడ్డి, స్రవంతి రమేశ్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

ఉట్నూర్‌రూరల్: మండలంలోని శంకర్‌తండా గ్రామానికి చెందిన హిందీ ఉపాధ్యాయుడు ముకుంద్‌రావు జాదవ్ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచారు. ఢిల్లీలో జరిగిన కవి సమ్మేళనంలో హిందీ వ్యాసరచనలో జీవన్ హి సంఘర్ష్ మానవత పఢాన ఏక్ లక్ష్యహై అంశంపై వ్యాసం రాయడంతో భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ వివిధ రంగాల్లో మొత్తం 72 కవులలో 4వ స్థానంలో ముకుంద్‌రావు నిలిచారు. ఎంఈవో సునీత, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

ఇచ్చోడ: మండలంలోని చించో లిలో శనివారం రాష్ట్ర సంత్ భగవాన్‌బాబా విగ్రహ ప్రతిష్ఠా పన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం మండల కేంద్రంలోని శివాజీ చౌక్ నుంచి కళశారోహణ ప్రారంభించి పాదయాత్రగా చించోలి వరకు వెళ్లారు. అనంతరం చించోలి లో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపులో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పాల్గొని మాట్లాడారు. విగ్రహ ప్రతిష్ఠాపనలో గ్రామస్తులు కృషి మరవలేనిదన్నారు. ఆయన వెంట కృష్ణారెడ్డి, గాడ్గె సూభాష్, పాండురంగ్ తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని పాత సినిమా స్థలం ఆవరణలో కొట్టాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సదానంద శర్మ ఆధ్వర్యంలో పోచమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆలయంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ ప్రత్యేక పూజలు చేశారు.



ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

కవితాసింగ్‌ను కలిసిన చారులత

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ మాజీ జెడ్పీటీసీ చారులత రాథోడ్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఖురాహో ప్రాంత మహారాణి కవితా సింగ్‌నటిరాజేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఖజురాహో ప్రాంతంలోని సంస్కృతిక వారసత్వంపై, అందులోని ప్రత్యేకతలు, వాటి సంరక్షణ, తదితర విషయాలపై చర్చించారు.

యువత క్రీడల్లో రాణించాలి

గుడిహత్నూర్: యువకులు క్రీడల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే దిశగా ఎదగాలని మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమల్ గౌడ్ అన్నారు. మండలంలోని ముత్నూర్‌లో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడల్లో రాణిస్తూ జీవితాలను తీర్చిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జాదవ్ భీంరావ్ నాయక్, జాదవ్ రమేశ్, రాంజీ, సుశీల్, గోకుల్, నక్క భూమన్న, తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న తిరుమల్ గౌడ్

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన కాలే పూజా, ఐరేని అనిహృతిక, జెట్టి తేజశ్వినిలు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యా రు. ఈనెల 2న ఆర్మూర్ లోని మినీ స్టేడియంలో నిర్వహించే 11వ తెలంగాణ రాష్ట్ర సీని యర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నారు. క్రీడాకారులను శనివారం పాఠశా ల ప్రధానోపాధ్యాయులు భూమన్న, పీ ఈటీ అఖిల్, ఉపాధ్యాయులు అభినందించారు.



ఎంపికైన క్రీడాకారులు